

సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్

సిరి ఎఫెక్ట్

సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్

# కదిలిన యంత్రాంగం

## సిరి వరుస కథనాలతో అధికారుల్లో చలనం

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో గల సర్వే నెంబర్ **336**లో గల ప్రభుత్వ భూమి కబ్జా అంటూ సిరి దినపత్రిక ప్రచురించిన వరుస కథనాలకు రెవెన్యూ యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. భూ కబ్జా విషయం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జిల్లా స్థాయి ఉన్నతాధి కారులు సైతం భూ కబ్జా సమస్యపై స్పందించారు. ఇంటలెజిన్స్ అధికారి నరసింహాతో పాటు స్థానిక తహసీల్దార్ ఫర్హీన్ షేక్, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి స్వప్న బుధవారం కబ్జాకు గురవుతున్న భూమిని క్షేత్ర స్థాయిలో సందర్శించారు. సదరు ప్రభుత్వ భూమికి సంబంధించిన పూర్తి వివరాలను అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆ భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఫర్హీన్ షేక్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఎవరైన దౌర్జన్యంగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేశారు.

హత్నూర,(సిరిన్యూస్)

- కాసాలపై రంగంలోకి రెవెన్యూ అధికారులు
- కబ్జా భూమిని కాపాడేందుకు అధికారుల పరుగులు
- సదరు భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు
- భూ వివరాలను సేకరించిన ఇంటలిజెన్స్ అధికారి నరసింహా





సిరి

6 | సిరి | www.siridaily.com | బుధవారం

సిరి ఎఫెక్ట్

# కాసాల ఉద్యమం!

సిరి కథనాలతో మొదలైన పోరుబాట

భూస్వామి కన్ను!

మాయాజాలం!

మరో ఉద్యమానికి రంగం సిద్ధం!

### కదిలించిన వరుస కథనాలు..

కాసాల గ్రామంలోని సర్వే 336లో గల ప్రభుత్వ భూమి విషయంలో సిరి దినపత్రికలో వరుస కథనాలు పతాక శీర్షికలో రావడంతో ఉన్నతాధికారుల్లో చలనం కలిగింది. అంతేగాకుండా గత 17 ఏళ్ళ క్రితం ఇదే భూమిని పేదలకు పంచాలని సీపీఎం పార్టీ భూపోరాటం చేసిన విషయం తెలిసిందే. సిరిలో సీపీఎం చేపట్టిన పోరాటాన్ని, కబ్జాకుగురవుతున్న విషయాన్నితెలియజేయడంతో సీపీఎం పార్టీ నేతలు సైతం మళ్ళీ ఉద్యమానికి సై అంటూ ముందుకు వచ్చారు. ఎలాగైనా పేదలకు భూమిని పంచాలని తాజాగా తహసీల్దార్‌కు వినతిపత్రం కూడా అందించారు. ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టిన భూస్వామి భాగోతాన్ని ఎప్పటికప్పుడు పూర్తి సమాచారంతో వెలుగులోకి తీసుకురావడంతో అటు ప్రజల్లో, ఇటు అధికారుల్లో చలనం వచ్చింది. దీంతో అధికారులు సదరు భూస్వామి చెరలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.





### సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి: తహసిల్దార్

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి అంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు తహసీల్దార్ ఫర్హీన్ షేక్, ఆర్ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి స్వప్న పరిశీలించారు. కబ్జాకు గురవుతున్న భూమిని స్వాధీనం చేసుకుని అందులో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ఆర్ఐ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరిక చేశారు.